బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యే వరకు ఉద్యమిస్తాం..

ఘట్‌కేసర్‌లో రిలేనిరాహార దీక్షలో పాల్గొన్న పట్టణ వాసులకు సంఘీభావం తెలుపుతున్న నాయకులు

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 7: ఘట్‌కేసర్ పట్టణంలో నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయ్యే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని జేఏసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి, మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఘట్‌కేసర్ పట్టణంలో నిర్మాణంలో ఉన్న బ్రిడ్జిని వెంటనే పూర్తి చేయాలని చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 7వ రోజుకు చేరుకున్నాయి. ఈ రిలే నిరాహార దీక్షలో పట్టణానికి చెందిన నాయకులు రవిశంకర్, హనుమాన్, రమేశ్, నరేష్, పవన్ గౌడ్, ఉదయ్ కుమార్, సుమిత్ కుమార్ లు పాల్గొన్నారు. వీరికి బండారి శ్రీనివాస్ గౌడ్, మారం లక్ష్మారెడ్డిలతో పాటు సహకార సంఘం మాజీ చైర్మన్ సార శ్రీనివాస్ గౌడ్, డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి, జేఏసీ సభ్యులు ప్రమోద్ గుప్తా, సిరాజ్, చిన్న శ్రీనివాస్ గౌడ్ సంఘీబావం తెలిపారు.

ప్రభుత్వ కళాశాలలో పిచ్చిమొక్కలు తొలగింపు

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పిచ్చిమొక్కలు తొలగిస్తున్న దృశ్యం

నేరేడ్‌మెట్,డిసెంబర్ 7: నేరేడ్‌మెట్ ప్రభుత్వ కళాశాలలో పిచ్చి మొక్కలు పెరగడంతో విద్యార్థులు విష సర్పాలతో తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షుడు రామ్‌చరణ్, నర్సింగ్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించి శనివారం పిచ్చి మొక్కలను తొలగించమని అధికారులకు ఫోన్ చేసి చెప్పారు. దీంతో మున్సిపల్ సిబ్బంది శనివారం పిచ్చిమొక్కలను తొలగించారు. దీంతో విద్యార్థులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది మనోజ్‌చారి, సంతోష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

శామీర్‌పేట, డిసెంబర్ 7: కల్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సరసం మోహన్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు నర్సింహ్మారెడ్డి(బీఎన్ఆర్)లు కోరారు. ఈ మేరకు శనివారం ప్రకటన విడుదల చేశారు. ఆదివారం ఉదయం 12 గంటలకు మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీశివసాయి ఫంక్షన్ హాల్‌లో మేడ్చల్, శామీర్‌పేట, మూడుచింతలపల్లి, కాప్రా మండలాలకు మంజూరి అయిన షాదిముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని లబ్ధిదారులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు.

నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే లక్ష్యం



ఏఎస్‌రావునగర్ డివిజన్ పల్లెప్యారడైజ్ కాలనీలో పార్కు చుట్టూ చైన్ ఫెన్సింగ్ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శిరీషా సోమశేఖర్‌రెడ్డి

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బండారి శంకుస్థాపన

కాప్రా, డిసెంబర్ 7: ఉప్పల్ నియోజకవర్గ సమగ్రాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం ఏఎస్‌రావునగర్ డివిజన్ పల్లెప్యారడైజ్ కాలనీలోని పార్కు చుట్టూ రూ.15లక్షలతో చేపట్టే చైన్ ఫెన్సింగ్ పనులకు స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీషా సోమశేఖర్‌రెడ్డితో కలిసి శనివారం శంకుస్థాపన చేశారు. అలాగే భవానీనగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని డివిజన్ల పరిధిలోని కాలనీల్లో అభివృద్ధిపనులు చేపడుతూ నియోజకవర్గం సమగ్రాభివృద్ధికి కృషిచేస్తానన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీల్లో ఏ సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ డీఈఈ బాలకృష్ణ, ఏఈ కీర్తి, మాజీ కార్పొరేటర్ కొత్తరామారావు, బీఆర్ఎస్ నాయకులు సోమశేఖర్‌రెడ్డి, డివిజన్ మాజీ అధ్యక్షులు కాసం మహిపాల్‌రెడ్డి, కాలనీల ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

ఘనంగా రేణుకాఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠ

ఉప్పల్: చిలుకానగర్‌లో శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ హాజరైనారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బన్నాల గీతా,బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కొండల్‌రెడ్డి, రవీందర్, రవీందర్‌రెడ్డి, జగన్, శ్యాం, రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌యూబీ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి వినతి పత్రం అందిస్తున్న గౌతంనగర్ డివిజన్ ప్రతినిధులు

నేరేడ్‌మెట్, డిసెంబర్ 7 : గౌతంనగర్ గేటు వద్ద ఆర్‌యూబీ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ గౌతంనగర్ డివిజన్‌కు చెందిన పలు కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. శనివారం బోయినపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వివిధ కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యేను కలిసి గౌతంనగర్ గేటు పడడంతో రాకపోకలు సాగించే వాహనదారులు మరియు ప్రజలు తీవ్ర ఇబ్బందుల పడుతున్నారని ఎమ్మల్యే దృష్టికి తీసుకెళ్లారు. దశాబ్ధ కాలంగా గేటు పడడంతో అత్యవసరమైన 108 మరియు, ఫైర్ వాహనాలు రావడానికి ఆలస్యం అవుతుందని అలాగే కళాశాల మరియు పాఠశాలతో పాటు ఉద్యోగస్తులు నిత్యం అవస్థలు తప్పడంలేదని పేర్కొన్నారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత రైల్వే అధికారులతో మాట్లాడి ఆర్‌యూబి లేద ఆర్‌ఓబి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్, కిరణ్ పట్నాయక్, కందిబండి నరసింహరావు, అచ్యుతరావు, నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామికి ఎమ్మెల్యే పూజలు

మల్కాజిగిరి: అల్వాల్‌లోని వెస్ట్ వెంకటాపురంలో మహాపడిపూజలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి,ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు గురు స్వామి, కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి, రమేష్, పరమేష్, శరణ్ గిరి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

మేడ్చల్, డిసెంబరు 7 : గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లో పరిధిలో శుక్రవారం రాత్రి జరిగింది. పోలీసుల కథనం ప్రకారం...మేడ్చల్ పట్టణం పరిధిలో క్లాసిక్ దాబా వద్ద మేడ్చల్ నుంచి తూప్రాన్ వైపు వెళ్తున్న బైక్‌ను అదే దారిలో వస్తున్న లారీ ఢీ కొట్టింది. దీంతో బైక్‌పై ప్రయాణిస్తున్న వ్యక్తి కింద పడటంతో అతడి తలపై నుంచి లారీ వెళ్లింది. దీంతో బైక్ వైపు వెళ్తున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు సుచిత్ర పరిధిలోని బ్యాంక్ కాలనీకి చెందిన రవితేజగా గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు

చట్టసభల్లో వాటా కోసం పోరాడుదాం

ఉప్పల్, డిసెంబర్ 7: చట్టసభల్లో పద్మశాలీల వాటా కోసం పోరాడుదామని అఖిల భారత పద్మశాలి సంఘం పూర్వ జాతీయ అధ్యక్షుడు ఈగ మల్లేశం అన్నారు. ఉప్పల్ ఈస్ట్ కళ్యాణపురి కమ్యూనిటీహాల్‌లో ఉప్పల్ నియోజకవర్గ పద్మశాలి ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీలు పాల్గొన్నారు.

జైలు అదాలత్.. 45 కేసులు పరిష్కారం

చర్లపల్లి, డిసెంబర్ 7 : చర్లపల్లి కేంద్ర కారాగారంలో శనివారం జైలు అదాలత్ నిర్వహించి.. 45 కేసులను పరిష్కరించి, 26మంది ఖైదీలకు విముక్తి కల్పించారు. కేంద్ర కారాగారంలో జిల్లా రెండవ అదనపు జూనియర్ జడ్జి జె.ప్రశాంతి, 9వ అదనపు మెట్రోపాలిటన్ జడ్జి ఎస్.ఆర్.దిలీప్‌కుమార్ నాయక్‌లు పాల్గొన్ని పలువురు ఖైదీలను విచారించి .. కేసులను పరిష్కరించారు. అనంతరం ఖైదీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర కారాగారంలో ఖైదీలకు కల్పిస్తున్న సౌకర్యాలను వారు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ రామచంద్రం, డిప్యూటీ సూపరింటెండెంట్లు శశికాంత్, శ్రీనునాయక్, రత్నంతో పాటు జైలర్లు, డిప్యూటీ జైలర్లు, సిబ్బంది, ఖైదీలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సాయిబాబా విగ్రహ ప్రతిష్ఠ



పూడూర్‌లోని సాయిబాబా ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడ్చల్ రూరల్, డిసెంబర్ 7: మేడ్చల్ మండలంలోని పూడూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన సాయిబాబా ఆలయంలో శనివారం బాబా విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక చైర్మన్ వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ మేడ్చల్ మండలఅధ్యక్షుడు దయానంద్ యాదవ్, మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్, మాజీ సర్పంచ్‌లు శ్రీనివాస్ రెడ్డి, బాబు యాదవ్, మేడ్చల్ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు నవీన్‌రెడ్డి, నాయకులు రఘుపతిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి,వెంకటేష్ ఉన్నారు.

ఉప ఆలయాలకు శంకుపూజలు

పూజలు చేస్తున్న భక్తులు

ఉప్పల్, డిసెంబర్ 7 : హరిహర క్షేత్రం శ్రీచిలుకేశ్వర గాయత్రీ ఆంజనేయస్వామి ఆలయం పునఃనిర్మాణంలో భాగంగా శనివారం ఉప ఆలయాలకు శంకు పూజలు నిర్వహించారు. గాయత్రిదేవి, వేంకటేశ్వరస్వామి, అయ్యప్పస్వామి గర్భాలయాలకు శంకుస్థాపన చేసి శంకులను స్థాపించారు. ఈ కార్యక్రమంలో రోమాకర్‌రెడ్డి, అర్చకులు పూజారి ఉదయ్‌కుమార్‌శర్మ, ఆలయ కమిటీ అధ్యక్షుడు దాసరి కృష్ణ, ప్రధాన కార్యదర్శి గోనె శ్రీకాంత్, కోశాధికారి అమృత్‌రావు, ఉప కోశాధికారి ఆడెపు అంజయ్య, గోనె అంజయ్య, కావాలి నర్సింహ, శ్రీరాములు పాల్గొన్నారు.

ఒలింపిక్ వార్షిక ఆటల ఉత్సవం

పతకాలు సాధించిన విద్యార్థులు

ఉప్పల్, డిసెంబర్ 7:నాచారం రాఘవేంద్రనగర్‌లోని డెక్కన్ స్ప్రింగ్స్ గ్లోబల్ స్కూల్ పాఠశాలలో ఒలింపిక్ టోర్నీ పేరుతో వార్షిక ఆటల ఉత్సవం శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల చైర్మన్ కె.నవనీతరావు హాజరైనారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి మార్షల్ ఆర్ట్స్ చాంపియన్‌షిప్ సంస్థలు సనపవన్ మార్షల్ ఆర్ట్స్ ఆర్గనైజేషన్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన కరాటే పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు స్వర్ణం, రజతం, కాంస్య పతకాలు అందించారు. ఈకార్యక్రమంలో కోర్ హెడ్ ఆపరేషన్స్ కిశోర్‌కుమార్‌రెడ్డి, ప్రిన్సిపల్ సుమమెనన్, వైస్ ప్రిన్సిపాల్స్, కోఆర్డినేటర్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల యాప్‌పై అవగాహన

కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సదస్సులో మాట్లాడుతున్న నోడల్ అధికారి శ్రీనివాసమూర్తి

కలెక్టరేట్, డిసెంబర్ 7: ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్‌పై ప్రతి అధికారి అవగాహన కలిగి ఉండాలని జిల్లా నోడల్ అధికారి వై.శ్రీనివాస మూర్తి సూచించారు. కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ గౌతం పోట్రు ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ వార్డు అధికారులకు అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. అందులో భాగంగా ఒక్కో ఉద్యోగికి 50 దరఖాస్తులు పరిశీలించేలా లక్ష్యాలను నిర్మించారు. నిబద్ధతతో పరిశీలన జరపాలని ఆదేశించారు. ఈ సదస్సులో అధికారులు, కార్యదర్శులు, వార్డు అధికారులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ సదస్సుకు భోగారం నివాసి

సదస్సుకు హాజరైన రాగి మల్లికార్జునరెడ్డి

కీసర, డిసెంబర్ 1: మండల పరిధిలోని భోగారం నివాసి రాగి మల్లికార్జునరెడ్డి అమెరికాలో నిర్వహించే 24వ అంతర్జాతీయ సదస్సుకు హాజరయ్యారు. అమెరికన్ జియోఫిజికల్ యూనియన్ –24 అంతర్జాతీయ సదస్సుకు కాకతీయ యూనివర్సిటీలో జీయాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ మల్లికార్జున రెడ్డి హాజరు కావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సైబర్ నేరగాళ్ల నుంచి నగదు రికవరీ

నేరేడ్‌మెట్, డిసెంబర్ 7: సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కి...మోసపోయిన కేసులో నిందితుల నుంచి రికవరీ చేసిన సొమ్మును 47మంది బాధితులకు అప్పగించారు. నేరేడ్‌మెట్ ఇన్‌స్పెక్టర్ సందీప్ కుమార్ కథనం ప్రకారం.. శనివారం రూ.3.60లక్షల విలువైన నగదు బాధితులకు అందజేశారు. బాధితుల ఖాతాల్లో ఫ్రీజ్ అయిన డబ్బు విషయాన్ని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. బాధితులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై న్యాయపరమైన చర్యలు తీసుకొని బాధితులందరికి వేర్వేరుగా ఆయా ఖాతాల్లో ఫ్రీజ్ అయిన నగదును అందజేశారు. ఈ సమావేశంలోఎస్సైలు రమేష్, సైదులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ బ్యాడ్మింటన్ టోర్నీ ముగింపు

మయూర్ పారిఖ్, శ్రీకాంత్ వాద్ చేతుల మీదుగా బహుమతిని అందుకుంటున్న లయోషా కోరుకొండ

నేరేడ్‌మెట్, డిసెంబర్ 7: యోనెక్స్ సన్‌రైసెస్ నేషనల్ బ్యాడ్మింటన్ అండర్ 11 సింగిల్స్, డబుల్స్ టోర్నీలో లయోషా కోరుకొండ విజేతగా నిలిచారు. శనివారం థానేలో ముగిసిన బాలికల సింగిల్స్, డబుల్స్‌లో విభాగాల్లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన లయోషా కోరుకొండ, రాష్ట్రానికి చెందిన షాన్వి నిమ్మ 21–16, 17–21, 21–12తో గెలిచి టైటిల్ సొంతం చేసుకుంది. బాలికల డబుల్స్‌లో లయోషా కోరుకొండ, షాన్వి నిమ్మ కర్ణాటక రాష్ట్రానికి చెందిన సుమయ్య షరీఫ్, సాంభవి శర్మ 15–21, 21–16, 21–9తో విజయం సాధించారు. గెలిచిన విజేతలకు గుజరాత్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సెక్రటరి మయూర్ పారిఖ్, మహారాష్ట్ర బ్మాడ్మింటన్ అసోసియేషన్ వైస్‌ప్రెసిడెంట్ శ్రీకాంత్ వాద్ బహుమతులతో పాటు పారితోషకాన్ని గెలిచిన క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా తెల్లాపూర్‌లోని సిక్కి సుమీత్ రెడ్డి బ్యాడ్మింటన్ అకాడమిలో శిక్షణ పొందుతున్న లయోషా కోరుకొండను అర్జున అవార్డు గ్రహీత బ్యాడ్మింటన్ నేషనల్ క్రీడాకారుడు ఎన్. సిక్కి రెడ్డి, ఒలింపిక్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు బి. సుమీత్‌రెడ్డి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

పరిజ్ఞానం పెంపునకు ఎఫ్‌డీపీలు దోహదం

మేడ్చల్, డిసెంబరు 7: పరిజ్ఞానం పెంపునకు అధ్యాపక అభివృద్ధి కార్యక్రమాలు దోహదం చేస్తాయని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల కార్యదర్శి త్రిశూల్ రెడ్డి అన్నారు. కళాశాలలో ఏఐసీటీఈ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎఫ్‌డీపీ శనివారం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఫ్‌డీపీలో నిపుణులు కృత్రిమేధ, కంప్యూటింగ్, సెక్యూరిటీ ఫైనాన్స్, మిలిటరీ వ్యవహారాలు, ఇంటెలిజెన్స్, డ్రగ్ డిజైన్, ఏరోస్పేస్, న్యూక్లియర్ ఫ్యూజన్, పాలిమర్ డిజైన్, మెషిన్ లర్నింగ్, బిగ్ డేటా తదితర సాంకేతిక అంశాల పరిజ్ఞానంపై శిక్షణ ఇవ్వడంతో పాటు ఆ రంగంలో అంతర్జాతీయ స్థాయిలో వస్తున్న మార్పులను వివరించారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ నర్సింహారెడ్డి, డైరెక్టర్ మోహన్, ప్రిన్సిపాల్ లోకనాథం, వైస్ ప్రిన్సిపాల్ పురుషోత్తం ప్రసాద్, సీఎస్ఈ హెచ్‌వోడీ రాములు, సమన్వయకర్త డాక్టర్ దిలీప్ రెడ్డి, ఐసీటీ డీన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో 108 కళ శాలతో పూజలు

కీసర, డిసెంబర్ 7: కీసరలోని శ్రీ హరిహరిపుత్ర వరాల అయ్యప్ప ఆలయ వార్షికోత్సవంలో భాగంగా శనివారం కేరళ తాంత్రిక ఆచార్యన్ బ్రహ్మ శ్రీ కె. ప్రదీప్‌కుమార్ తంత్రి చేతుల మీదుగా 108 కళశాలతో కళశ పూజలు నిర్వహించారు. గర్భాలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తమండలి అయ్యప్ప గురుస్వామి బాల్‌రెడ్డితో పాటు గురుస్వాములు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకలు విజయవంతం చేయాలి

ఉప్పల్, డిసెంబర్ 7: క్రిస్మస్ వేడుకలను విజయవంతం చేయాలని క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ అన్నారు. ఉప్పల్ స్వరూప్‌నగర్‌లోని హోరేబు చర్చిలో ఉప్పల్ నియోజకవర్గ పాస్టర్ ఫెలోషిప్స్ నాయకుల సమావేశం శనివారం నిర్వహించారు. గోన ఫిలిప్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఉప్పల్, హబ్సిగూడ, రామంతాపూర్, చర్లపల్లి, ఏఎస్‌రావునగర్, మల్లాపూర్, తదితర ప్రాంతాల అధ్యక్షులు, సెక్రటరీలు హాజరైనారు. ఈ కార్యక్రమంలో యెహెజ్కే, రెవ ప్రభాకర్, వసంతరావు, అగ్రిప్ప రాజు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో కారు డ్రైవర్ ఆత్మహత్య

ఘట్‌కేసర్,డిసెంబర్7: కారు డ్రైవర్ ఆత్మహత్య చేసుకున్న ఘటన పోచారం పోలీస్టేషన్‌లో శనివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయనగరం జిల్లా చెందిన శ్రీనివాసరావు (25) కారు డ్రైవర్‌గా పని చేస్తూ పోచారం గ్రామంలో నివాసం ఉంటున్నాడు. ఆర్థిక ఇబ్బందులతో శనివారం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కీసరగుట్టలో చండీహోమం

కీసర, డిసెంబర్ 7: కీసరగుట్ట ఆలయంలో వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య శనివారం చండీహోమాన్ని నిర్వహించారు. ఈహోమంలో భక్తులు పాల్గొన్నారు. కీసరగుట్టలో పాపులర్ సింగర్ పెద్దపుల్లి ఈశ్వర్ తన శిష్యులతో చేరుకొన్నారు. స్వామివారికి పూజలు చేశారు.

జాతీయస్థాయి త్రోబాల్ పోటీలకు

సీఆర్‌పీఎఫ్ విద్యార్థుల ఎంపిక

జవహర్‌నగర్, డిసెంబర్ 7: జాతీయస్థాయి త్రోబాల్ పోటీలకు సీఆర్‌పీఎఫ్ విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ మేరకు పాఠశాల ప్రిన్సిపాల్ డి. అపర్ణ, ఫిజికల్ డైరెక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో జాతీయస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులకు శనివారం పాఠశాల ఆవరణలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అపర్ణ మాట్లాడుతూ ఈనెల 9న మధ్యప్రదేశ్ రాష్ట్రం ఇండోర్‌లో జరిగే జాతీయస్థాయి త్రోబాల్ పోటీల్లో నవతేజ, రిత్విక్, దేవానంద్‌సాగర్, మాధవి భరత్, లాస్యప్రియ, శివసాగర్ పాల్గొంటారని తెలిపారు.

వేర్వేరు చోట్ల ఆరుగురు అదృశ్యం

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 7: వేర్వేరు చోట్ల ఆరుగురు అదృశ్యమయ్యారు. ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘట్‌కేసర్‌కు చెందిన ఇద్దరు బాలికలు ఓ దుకాణంలో పని చేస్తున్నారు. రోజూ మాదిరిగా శుక్రవారం ఉదయం పనికి వెళ్లారు. సా యంత్రం తిరిగిరాలేదు. దీంతో ఆందోళనకు గురైన తల్లిదండ్రులు వెతికినా ఆచూకీ లేకపోవటంతో శనివారం పోలీసులను ఆశ్రయించి ఫిర్యా దు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఇన్‌స్పెక్టర్ పరశురాం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కిరాణా దుకాణానికి వెళ్లి ..

జవహర్‌నగర్: జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బాలాజీనగర్ మహంకాళీ ఆలయం సమీపంలో మామిండ్ల సుజాత, భర్త సాయికుమార్, ఇద్దరు పిల్లలతో కలిసి నివసముంటున్నారు. పెద్ద కుమార్తె సంధ్యారాణి(22) బోడుప్పల్‌లోని నివసించే మధుతో ప్రేమలో పడి గతనెల 5న ఇంట్లోంచి వెళ్ళింది. తిరిగి 15న ఇంటికి వచ్చింది. ఈనెల 7న కిరాణా దుకాణానికి ఇద్దరు కుమార్తెలతో కలిసి వెళ్ళారు. డబ్బులు తీసుకురావడానికి సంధ్యారాణి తన సోదరి శ్రీలతను ఇంటికి పంపించింది. శ్రీలత దుకాణానికి తిరిగి వచ్చేసరికి సంధ్యారాణి కనిపించలేదు. దీంతో సంధ్యారాణి ఆచూకీ కోసం వెతికినా సమాచారం లభించలేదు. కుటుంబసభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు.

భర్త మందలింపుతో..

జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సంతోషన్‌గర్‌లో బత్తుల శ్రీకాంత్, భార్య వెంకటలక్ష్మి, కుమార్తె రాజేశ్వరి(11), కుమారుడు రాహుల్(6)తో కలిసి నివసిస్తున్నాడు. శ్రీకాంత్ కారు డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. భార్య వెంకటలక్ష్మి(33) ఆరోగ్యం బాగోలేకపోవడతో తరచూ శ్రీకాంత్ మందలించడంతో మనస్తాపం చెందింది. ఈనెల 4న ఇంట్లో ఎవరికి చెప్పకుండా ఇద్దరు పిల్లలను తీసుకుని బయటకు వెళ్లి ఇంత వరకు తిరిగి రాలేదు. దీంతో వెంకటలక్ష్మి, పిల్లల ఆచూకీ కోసం వెతికినా సమాచారం లభించలేదు. భర్త శ్రీకాంత్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో సైదయ్య తెలిపారు.

సీఎంఆర్‌లో బీటూబీ ప్రాజెక్టు ఎక్స్‌పో

విజ్ఞాన ప్రదర్శనను తిలకిస్తున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

మేడ్చల్, డిసెంబరు 7 : గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలోని సీఎంఆర్ సెట్‌లో బీటూబీ(బడ్ టూ బిజినెస్) పేరుతో శనివారం ప్రాజెక్టు ఎక్స్ పో నిర్వహించారు. ఈ ప్రాజెక్టు ఎక్స్‌పో ప్రారంభించిన సందర్భంగా సీఎంఆర్ చైర్మన్ గోపాల్ రెడ్డి మాట్లాడారు. ప్రాజెక్ట్ ఎక్స్‌పో 64 జట్లు పాల్గ